ISSUE 6,
November, 2022

# TELESCOPE

A QUARTERLY LITERARY AND ART MAGAZINE



Image : Bathukamma Celebrations, October 2022, Dichpally

A RETROSPECTIVE - SELECTED WORKS - BILINGUAL - PHOTOGRAPHS

School of Emerging Writers (SEW), TSWRDC, NIZAMABAD

# CONTENTS


| | Page No. |
|---|---|
| నాన్న కావాలి... నాన్నే కావాలి ! by Ch. Rachana | 1 |
| **Unconditional Love** by A. Gangothri Goud | 2 |
| **Birthday Thoughts** by Dr. Pavani Ayinampudi | 3 |
| **To Sir With Loves** by George Varkey | 4 |
| ఏం అవుతానో by Sruthi Panga | 5 |
| సూర్యుడు, చంద్రుడు by K. Ramya | 6 |
| **Telugu Poem** by Dr. Sukki Sushma | 7 |
| పయనం by K. Anitha | 8 |
| జీవితపు పొరలు by Sruthi Panga | 9 |
| తప్పటడుగులు by B. Archana | 10 |
| **English Poem** by Yasmeen Imtiyaz | 11 |
| **I Still have** by Yasmeen Imtiyaz | 12 |
| **Telugu Poem** by T. Akhila | 13-14 |
| **English Poem** by Dr. Pavani Aiynampudi | 15 |
| చిన్ననాటి జ్ఞాపకాలు by E. Sandhya Priyadarshini | 16 |
| నీకళ by B. Archana | 17 |
| **Flok Song & Telugu Poem** by K. Varshavardhini | 18 |
| ఫోన్ రా నా ఫోన్ రా by Sruthi Panga | 19 |
| నాన్న by K. Pallavi | 20 |
| నేస్తం by S. Pooja | 21 |
| అమ్మ by S. Rajitha | 22 |
| **Telugu Poem** by A. Keerthana | 23 |
| కోపం కో - కో కోపం వదిలేయ్ by K. Varshavardhini | 24 |
| ఇది స్వేరో కాలేజి by K. Varshavardhini | 25 |
| అమ్మ నా దేవతనువ్వమ్మ by K. Varshavardhini | 26 |
| **Telugu Poem** by K. Gangothri | 27 |
| మాట్లాడే కనులు by S. Pooja | 28 |
| ప్రేమ by Rama Seshu R.V.J. | 29 |
| **Telugu Poem** by Muchukuri Vaishnavi | 30 |
| **Telugu Poem** by Encherla Dhanalaxmi | 31 |
| **English Short Story** by R.K. Sudha | 32 |
| **Telugu Poem** by Birru Anusree | 33 |
| **Telugu Poem** by E. Lavanya | 34 |
| **Telugu Poem** by Vinoda Ajmeera | 35 |
| అంతర్మథనం by Sada Panga | 36 |
| **Telugu & English Poems** by O. Navya Sri | 37 |
| మా గుండెల్లో నిలిచిపోయావు!! by G. Sanjani | 38 |
| **An Ancient Women** by Anusha | 39 |
| నా స్నేహితులు by E. Lavnaya | 40 |
| **Let me Love & Paper** by G. Sanjani | 41 |
| **Art Work** by P. Karthika, Ch. Madhavi, B. Sarojana, Ch. Madhavi | 42 |
| **Art Work** by Dr. Shireesha Somineni, M. Navya Reddy, R. Archana, Nandiga Umadevi | 43 |
| **Art Work** by G. Aruna, K. Ramya, P. Pavani, P. Karthika | 44 |

# నాన్న కావాలి... నాన్నే కావాలి !

నీ పాటికి నీవు
అమ్మ కడుపులో
దీర్ఘ తపస్సులో ఉన్నావని తెలిసి,
నిన్ను బొజ్జలో దాచుకొని,
అమ్మ,
పురిటికి పుట్టింటికి వేళితే
క్షణాలు లెక్కిస్తూ
ఎంత శూన్యాన్ని భరించాడో!
నిన్నెప్పుడు చూడాలో అని
నువ్వెలా ఉండి ఉంటావో అని
ఆతృతగా
రాత్రింబవళ్ళు
నీ కోసం కలలు కనిన
అమృత మూర్తి నాన్న
జీవన స్థితి గతులు
వ్యక్తిత్వాని భంగ పరుసున్నప్పుడు
బ్రతుకు సమరంలో
కష్టకాలం
నడినెత్తిన నిప్పులు
చెరుగుతున్నప్పుడు
దురదృష్టం వెంటాడి
వేధిస్తున్నప్పుడు
దృఢమైన ప్రాకారంలా
అనంతమైన ఆకాశంలా
లోతైన సముద్రంలా
అనుభవాలు పండిన
తరువులా కనిపించే
రెండుక్షరాల 'నా' అనే మనిషి నాన్న
ఎంత సుందర భావం నాన్న !
ఎంత ఆనంద గీతం నాన్న !
నిశ్శబ్దం ప్రేమ - నాన్న
నిండైన ధీమా - నాన్న
జీవిత కాలం అభయం నాన్న
అసలు జీవితం అంటే ఏమిటి?
అనేది తెలుసుకోవడం కోసం
నాన్న నడిచి విడిచి వదిలి
వెళ్ళిన పాదముద్రలు చాలు
నాన్న అంటే ఎంటో తెలుసుకోవడానికి...
నాన్న ఒక స్ఫూర్తి తేజం
నాన్న ఉంటే ఆత్మస్థైర్యం
కుటుంబానికి మకుటం నాన్న
నాన్న గుండెలయ
చిరునవ్వులు వెలిగించే
దీపం
కోవెలలో దేవుడు - నాన్న
నాన్నే కదా బాల్యం !
నాన్న కావాలి...
నాన్నే కావాలి !



Ch. RACHANA
B.Com. II, TSWRDC(W)
Nizamabad

# Unconditional Love

The person who makes fun everytime
and shows more love and care on you
is the only person who is your father
Mostly girls love their father
Because they feel that he is the only
one person in the world
who never hurt them in any situation.
No matter how many relations in the
world are true,
father and daughter relationship is most
beautiful and unconditional.
The moments that I spent with you
are not moments,
they are memories.

A. GANGOTHRI GOUD | MPC II, TSWRDC(W)
Nizamabad

# Birthday Thoughts

The silly little girl laughs at me
I wonder why
never got a good look at her
I always sort of ignored her
she dwells in the dark alleys
away from the spotlight and parties
she ain't got money or love
Neither my style nor sauve
ran into her whilst pondering in the
city of past
she almost looks like me minus the
strech marks and the ageing spots
I said "Hey little girl! You look like me"
she laughed and said "You so don't
look like me"
as she laughed I understood why
the silly little girl laughs at me

Dr. PAVANI AYINAMPUDI
OSD (Academics),
TSWREIS, Hyderabad.

# To Sir With Love

You taught us many a lesson
with fanciful creation
While we sat in fascination
with unbridled imagination
Other teachers ranted on and on
while we yawned and yawned
some loathed their voice
But, alas, we had no choice!
The 'goody goodies' sat
glued to the bench
and braved the crass cacophony
blared out through the day like a homily!
Some were canned, some were 'pinned',
some were muffled, some were troubled,
While few were groomed
None were doomed!
Dear me, came the examination!
Down I sat to write under sweat n' fear
All bleak and drab with all clues
vanished in a jiffy.

The invigilator fretted n' fumed
I trembled dumb founded
Back I flew to your class
Flowed your words as in glass.
Those were the days I wished
If all my teachers were like you!
In style I'd have been out
Not just passed through…
Years flowed like a gurgling river
Swaying life in torrential struggle
Your mode sustained the years
spent amongst the new Gen….
Your ways were uniqueease!
And I cherish your technique
Fade way not in vain
Without much gain!
Salute thee, master
For, you are unique!
Toast to your health
Your mode is my wealth.
Live you long dear
With near ones and cheer
You are a master piece
May your tribe increase!

GEORGE VARKEY
Academic Coordinator,
TSWREIS, Hyderabad

## ఏం అవుతానో...

నేనేం అవుతానో...
కాలంలో కలిసే
కలనౌతానో
ఒంటరిగా మిగిలే
శిలనౌతానో
ఏం- అవుతానో

సముద్రపు కెరటాన్నౌతానో
ఎగిసిపడే అలసిపోయిన
నీటి బిందువునౌతానో...
ఏం అవుతానో



పసి బుగ్గల పెదాలపై
చిరునవ్వునౌతానో...
వారి కంట్లోంచి జారే...
కన్నీరునౌతానో...
ఏం అవుతానో...



పుష్పించే కుసుమాన్నౌతానో...
రాలిన చెట్టు ఆకునౌతానో...
నేనేం అవుతానో...
కలత చెందిన కునుకునౌతానో...
కనులు మూసే కలనౌతానే...
ఏం అవుతానో...

కవి కలం నుండి జాలువారే
అక్షరాన్నౌతానో...
అక్షరం పదాలుగా మారి
విమర్శించే గొంతునౌతానో
ఏదేమైనా నేనొక
అద్భుతాన్ని అవుతా...

SRUTHI PANGA
B.A. II, TSWRDC(W)
Nizamabad



## సూర్యుడు

నువ్వు ఉంటావు వేడిగా
నువ్వే నా జోడి
నీ పేరు రవి
నేనవుతాను నీ కోసం ఓ కవి
నీ ఇంకో పేరు సూర్య
నేనే నీ భార్య

## చంద్రుడు

చుక్కల మధ్య చంద్రుడా
నా ఊహల మన్మధుడా
నువ్వు రావు పగలు
అదే నాకు చాలా దిగులు
నిన్ను చూస్తే నా కళ్ళలో మెరుపు
లేకపోతే పక్కవారి మీద నా అరుపు



K. RAMYA
MSG III, TSWRDC(W)
Nizamabad

ఏదేమైనా సాగిపో
ఎడబాటైనా దాటిపో
చీకటినైనా చీల్చిపో
నింగే అంచని దూకిపో

ఉన్నప్పుడు ఉబలాటం
లేనప్పుడు ఆరాటం
అంతేలేని పోరాటం
ఈ జీవన ప్రయాణం

ఎవరినో అనుకరించకు
ఎవరికోసమో ఎదురుచూడకు
నీ బాట నీదే...
నీ గమ్యం నీకే...

నిలకడలేని మనస్తత్వం
నిజాయితీ లేని వ్యక్తిత్వం
బయటికి మాత్రమే సౌందర్యం
లోపలంతా కాఠిన్యం

కదలికలెన్నో నా కన్నుల మాటున
కలవరమెంతో నా హృదయం మాటున
అవన్నీ పదిలం... నాచిరునవ్వు చాటున

శబ్దమే లేకుండా మనలో భీభత్సాన్ని సృష్టించగలిగేది నిశ్శబ్దం
మలిన హృదయం కన్నా... కఠిన శిక్ష మేలు

ఆలోచన : వేల మైళ్ళ వేగంతో మజిలీ లేని ప్రయాణం
సాధ్యాసాధ్యాలతో పనిలేని ప్రపంచం

ఏదీ ఆ గతం?
ఏది శాశ్వతం
క్షణమే జీవితం
తృణమే నీ ప్రాణం

Dr. SUKKI SUSHMA
DL in Chemistry
TSWRDC(W), Karimangar.

## పయనం

ఎటు ఈ పయనం...
మనిషిని మనిషిలా చూడని,
భవిష్యత్తు వైపుకా?
మానవ సంబంధాల కంటే,
తన స్వార్థమే ముఖ్యమనే రేపటికా?

## నువ్వు

నా కల లాంటి నువ్వు
నా కొత్త –త్తేజం నువ్వు
నాలో మార్పుకు కారణమైన నువ్వు
‘నా’ అనే విషయమే మరిపించిన నువ్వు!

## ఊహలు

నా మది నిండా నీ ఊహలే
నీతో గడిపిన మరుపురాని క్షణాలే
నిన్ను మళ్ళీ మళ్ళీ చూడాలనే తపనలే
నీతో జత కలవాలని సాగే ఈ అడుగులే...

K. ANITHA
DL in Chemistry
TSWRDC(W), Nizamabad.

# జీవితపు పొరలు

జీవితపు పొరలు
పలుచగా మారాయి
ఒక్కోపొర ఒక్కో
చేదు జ్ఞాపకాన్ని మిగుల్చుతున్నాయి
కాలాన్నీ, కాలదన్ని
ముందుకు పరుగుతీసే
నా అడుగులకు
సంకెళ్ళ పడ్డాయి
ఒక్కొక్కదెబ్బ జీవితపు
పొరాల్నే కాదు
గుండెబరువుని కూడా
పెంచుతాయి
జీవితపు పొరలు
పలుచగా మారాయి
ఏ పొరైనా
మిగిల్చింది దు:ఖమే...

SRUTHI PANGA
B.A. II, TSWRDC(W)
Nizamabad

# తప్పటడుగులు

ప్రేమ అనే నీ మోహంలో పడి
నా కుటుంబాన్ని తెజించాను
నువ్వు  ఉన్నవన్నా ధైర్యంతో
అడుగులు వేశాను
ఆ అడుగులే నా బలహీనత అయ్యాయి
ఆఖరికి తెలిసింది నాకు
అది ప్రేమ కాదు ఆకర్షణ అని
భరోసాతో కట్టించుకున్న తాళి
నా మెడకు ఊరితాడై చుట్టుకుంది
భరించలేనంత బాధను మోస్తున్నాను
కన్నీటి జలధారను గుండెల్లో దిగమింగుతున్నాను
అడుగులు వేసినప్పుడు తెలియలేదు
తప్పటడుగులు వేశానని

B. ARCHANA
B.A.I, TSWRDC(W)
Nizamabad

There is a great affinity between a kite and I
The kite deviating and swooping in the sky,
Tangling with each other until the string of
one was severed.
I struggled to have an identity, to be loved,
Having cut-off from the streams of being wanted,
Defeated but liberated would flow away
into the blue unknown!

YASMEEN IMTIYAZ
DL in English
TSWRDC(W)
Mahabubabad.

# I Still have

A Desire to live a life of you
Make me fall in love with
The kindreds you left behind.

You were never gone fro,
I see you often in the very twinkling stars,
I feel you in the very drops of cloudburst
I smelled you in the mist!

I learnt to love my kind!
By loving your kind,
By following your footsteps,
Embedded on the sands of time,

Oh god thank you for blessing me
With a wonderful Mother!
No one can mirror you!
Just wanna say I Love you!

YASMEEN BEGUM
DL in English
TSWRDC(W)
Mahabubabad.

ఓ నేస్తమా ! ఒకప్పుడు నన్ను చూస్తేనే
అసహ్యించుకున్న నువ్వే
ఇప్పుడు నన్ను ఎందుకు పదేపదే
చూడాలనుకుంటున్నావ్
నెలపై పాకుతూ, జీవితం గడిపే నన్ను
నీ కాళ్ళకింద వేసి నలిపేసావ్
నా రూపం చూస్తేనే శరీరం గగ్గుర్పొడుస్తుందన్న నువ్వే
ఇప్పుడు నా అందానికి ముగ్దుడివౌతున్నావ్
నీ చూపులు, నీ మాటలు ఎంత బాధించాయో నన్ను
ఒకప్పుడు నన్ను అసహ్యించుకున్న నీ చేతులే
నన్ను ఆదరించడానికి ఎందుకు ఎదురుచూస్తున్నాయి
నేను నీ దగ్గరికి వస్తే నన్ను చీదరించుకున్న నువ్వే
నా కోసం ఎందుకు పరుగులు పెడుతున్నావ్

ఓ మానవా! నీ జాతకాన్ని సైతం చూసే నన్ను
జీవితమంతా నీ పంజరంలో బంధిస్తున్నావు
నీవు ఆడమంటే ఆడుతున్నాను పాడమంటే పాడుతున్నాను
అందమైన కనులు ఉన్న నన్ను
లోకంలోని అందాలను చూడకుండా చేస్తున్నావు
అందరితో సరదగా కబుర్లడాలనుకున్న నన్ను
మూగజీవిగా మారుస్తున్నావు
ఆకాశాన్ని అందుకోవాలనుకున్న నన్ను
ఎప్పటికీ ఎగరలేని స్థితికి తీసుకొచ్చావు.

పసిబిడ్డను, రాజ్యాన్ని సైతం వదిలి
దు:ఖరహిత సమాజం కోసం పరుగులు తీసి
రోజుల తరబడి పస్తులు ఉండి
అన్ని విద్యలను అవలీలగా నేర్చుకొని
దు:ఖానికి కారణం కోరికలు అని చెప్పి
కోరికలను జయించాలని బోధించి
జీవరాసులను ప్రేమించమని
ప్రేమ, దయ, కరుణలో జీవించమని
సత్యధర్మ స్థాపనకు పూనుకొని
ప్రపంచానికి మానవీయ విలువలను బోధించిన
నా గురువే మహాబోధి

అణువణువూ స్వార్థంగా ఆలోచిస్తున్న నీదీ ఒక జీవితమేనా ?
ఎదుటివారి బాధను అర్థం చేసుకోలేని నీదీ ఒక మనసేనా?
కష్టపడి పెంచిన తల్లిదండ్రుల్ని అనాధాశ్రమాల్లో చేర్చిన నువ్వు ఒక లక్ష్యసాధకుడివా?
వచ్చిన ప్రతి అవకాశంలో కష్టాన్ని వెతికే నీదీ ఒక ఆలోచనా?
పక్కవారికి ఆపద సమయంలో సహాయం చేయలేని నీదీ ఒక ఉద్యోగమా?
కన్నవారి కోసం నీలోని స్వార్థాన్ని విడలేని నువ్వు ఒక కుమారుడివా?

ఒంటరిగా పోరాడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్నా
మసక చీకటికి సైతం వెన్నెల సాయం చేస్తుంది
మల్లెతీగ ఎదుగుదలకు పందిరి సాయం అందిస్తుంది
పందిరి సాయంతో మల్లెతీగ చిటారున ఉన్న కొమ్మను అందుకొని హాయిగా వికసిస్తుంది.
వెన్నెల చేసిన  సాయంతో ప్రపంచమంతా జ్యోతితో వెలిగిపోతుంది.
ఎదిగిన చెట్టు సైతం వెన్నుపూసలేని తీగలకు  స్థావరం ఇస్తుంది
కానీ మనుషులెవరూ నాకు సహాయం చేయకపోవడం నాకెంతో బాధగా –ంది.

నీ శరీరాన్ని నీవు రక్షణ కవచంగా మార్చుకో
ఎదుటివారు బలంగా కొట్టినా, పట్టుకోవాలని
చూసినా జారిపోతూ, చిక్కకుండా నేర్చుకో
నీ శరీరం అనేక వాతావరణాలకు తట్టుకునేలా మలచుకో
శత్రువుకు చిక్కినప్పుడు వారిని ఎదిరించే ధైర్యాన్ని పెంచుకో
అనేక అవయవాలకు రక్షణ కల్పిస్తున్న నీ శరీరం
అనేక సంవత్సరాలు భూమిపై జీవించగలగాలని కోరుకో!

ఓ ఉడతా! పద్ధతిగా పవిత్రంగా జీవిసస్తున్నావు
ఎంతటి వృక్షానైన చిటికేలో ఎక్కుతున్నావు
ఒక చెట్టు నుండి మరొక చెట్టుకు అవలీలగా దూకుతున్నావు
నీకు చలి తగలకుండా చర్మాన్ని దూదితో నిర్మించుకున్నావు
ఒకేసారి చేతులతో తింటున్నావు కాయలను తెంపుతున్నావు
ఇంత నైపుణ్యం కలిగిన నువ్వు మరి ఇప్పుడు ఎక్కడున్నావు?

ఒంటరిగా ప్రయాణించడం నేర్చుకో
జీవితంలో కిందపడ్డ ప్రతీసారి లేవడం నేర్చుకో
నిన్ను ప్రశ్నించిన ప్రతిఒక్కరికి సమాధానం
చెప్పాలంటే జీవితంలో గెలవడం నేర్చుకో
పరిస్థితులు నిన్ను ఓడించిన ప్రతీసారి
కొత్తగా ప్రయత్నించడం నేర్చుకో!

T. AKHILA
BZC III
TSWRDC, Nizamabad

I was a shining ray of light
Traveling through the universe
Stumbled into your atmosphere
Transformed into a rainbow
I don't want to know if it's
science or magic
I just want to rejoice our love
No reason and no logic.

Dr. PAVANI AYINAMPUDI
OSD (Academics),
TSWREIS, Hyderabad

# చిన్ననాటి జ్ఞాపకాలు....

ఎందుకో ఈ వేళ నా మదిలో తెలియని చిన్న అలజడి. చిన్ననాటి జ్ఞాపకాలు అలనన్ను తన ఒడిలోకి రమ్మని పిలుస్తున్నాయి. ఇంటి చుట్టూ పూలపరిమళాలు, పండ్ల సోయగాలు, ఇంటి ముందు మట్టి వాకిలి, ఆరు బయట అరుగులు మరొక్కసారి (సేదతీరటానికి) రమ్మని పిలుస్తున్నాయి. పచ్చని మైదానాలు, పెద్ద పెద్ద చెట్లు, కల్మషంలేని స్నేహం ఆటలు గుర్తుకోస్తున్నాయి. ఈ రోజుల్లోలాగా ఇన్‌డోర్, అవుట్‌డోర్ ఆటలు, ఖో ఖోలు ఎవ్వరు లేరు, పోటీలు లేవు అందరం కలిసి నిర్మలమైన మనసులతో, కల్మషంలేని ఆలోచనలతో సరదాగా ఆడుకునేవాళ్ళం. అలసిపోయిన తనువులతో వీధి చివర్లో ఉన్న కుళాయిలదగ్గర జనరల్, మీనరల్ అనే తేడాలేని స్వచ్ఛమైన నీరు తాగి సరదాగా గడిపేవాళ్ళం. వెడ్డింగ్ కార్డుతో పెళ్ళిభోజనాలు లేవు. పెళ్ళంటే వీధంతా, ఒకే కుటుంబం పెళ్ళికూతురైన, పెళ్ళికొడుకైన ప్రతి ఇంటికి బంధువే. పండగలంటే ఊరంతా సంబరం వీధంతా కలిసి పిండి వంటలు చేసుకొని, కలిసి భోజనాలు వండుతూ సరదా సంబరాలతో కలిసి తినేవాళ్ళం.ఊరంతా బంధువులే, అందరికి వరుస పిలుపులే, ముచ్చటైన లోగిళ్ళు,, పచ్చని పందిళ్ళు. ఇంటి ముంగిట చెట్లు, ప్రతి ఊరు పచ్చని పైరు, స్వచ్ఛమైన గాలి, నీరు, వెలుతురుతో నిండిపోతుంది. మందులు వాడని ఆహారం, కలుషితం కాని నీరు వ్యాధులు తెలియని ఆరోగ్యం, అదే మహాభాగ్యం. రాత్రైతే ఆరు బయట మంచాలు స్వచ్ఛమైన గాలి, ఆకాశంలో ముచ్చటైన చందమామ చక్కటి చుక్కలు కథలు చెప్పేవి, చక్కగా జోలపాడుతూ నిద్రపుచ్చేవి, ఇప్పుడు ఎవరి జీవితం వారిది. చుట్టాలు లేరు, బంధువులు లేరు, సంతోషాలను, బాధలను, పంచుకునే వారేలేరు. ఆ పచ్చని చెట్లు లేవు ఇంటి ముందు వాకిలి లేదు, పూలపరిమళాలు లేవు, పండ్ల సోయగాలు లేవు, ఏమైపోయాయి ఈ అందాలు, ఆనందాలు. ప్రకృతి ఒడిలో గడిపిన కాలమంతా ఎక్కడికి మాయమైపోయింది, నాగరికథ మింగేసిందా ? కాలం కలుషితమైందా ? మనిషి మనుగడకి అవసరమైన స్వచ్ఛమైన గాలి, వెలుతురు, నీరు, ఆహారం అన్ని ఎందుకు కలుషితమయ్యాయి. ఇది పురోగమనమా? తిరోగమనమా...



E. SANDHYA PRIYADARSHINI
DL in Botony TSWRDC(W)
Nizamabad.

# నీ కళ

కళలు కంటే సరిపోదు
నీ కళ కలంతోనే సాధ్యమవుతుంది
నీ కళను విజ్ఞానం అనే  ఉళ్ళితో చెక్కుకో
గొప్ప శిల్పంగా తీర్చిదిద్దుతుంది
అనువు అనువు కళా సాకారం వైపు అడుగువెయ్యి
అగ్నిజ్వాలలో భగ భగమంటూ
కాలిపోతున్న అడవిని ఆపడం ఎవరి తరం కాదు
అలానే నీ గుండెల్లో నీ కళ అగ్ని రూపం
దాల్చినప్పుడే కళ సాకారం వైపు అడుగులు వేస్తావు
బిక్కు బిక్కుమంటూ ఎదురుచూసే
కన్నవారి కళలను సాధించుకో
సమాజంలో గొప్ప ఔనత్యాన్ని చాటుకో



B. ARCHANA
B.A. I, TSWRDC(W)
Nizamabad

# Folk Song

## పిలగా ఓ పిలగా

నీ చూపే నన్ను గుచ్చుతాంది
నీ మాటే నన్ను తాకుతాంది
నీ నవ్వే నన్ను మురుస్తాంది
నీ మీదే నాకు మనసైతాంది రో...
నా పాణం నీ కాడ గుంజుతాంది రో....
॥2॥

వీరుడైన ధీరుడైన
అందరి గుండెలో కృష్ణుడైన
నీ రూపం నాలో దాచుకుంటిరో...
నాలో నిన్నె చూసికుంటిరో...
నీ మీదే నాకు మనసైతాంది రో....
నా పాణం నీ కడ... గుంజుతాంది రో....
॥పిలగా॥

మాట లేదు ముచ్చట లేదు
ఎన్నలైన ఎదురుచూస్తా...
నా గుండె మొత్తం బరువైతాంది రో..
॥2॥

నా పాణం నీ కడ...
గుంజుతాంది రో...
॥పిలగ॥

పాణమోలే చూసుకుంటా
ప్రేమ నీకే దాచి పెడ్త
నీ ప్రేమే నాకు కావాలి రో...
నీ ప్రేమ కోసం ఎదురు చూస్తారో...
॥పిలగ॥

---



ఆ బంధం చెరుగనిదే
దేవుడు ఇచ్చిన ఫ్రేండ్‌షిప్ ఏ...
గాడ్ హృదయం ఇచ్చాడే...
జోక్స్ కయ్యులు లొల్లిలే...
మా నేస్తం ఓడనిదే...
ప్రేమతో కోట్స్ రాస్తామే
స్టైల్ ట్రేండులు వేస్తామే
వండర్ ఎక్స్‌లెంట్ యుత్‌లమే
జిల్ జిల్ ఫ్రేండ్‌షిప్ మాదేలే...

K. VARSHAVARDHINI
B.Com. III, TSWRDC(W)
Nizamabad

# ఫోన్ రా నా ఫోన్ రా...

ఫోన్ రా నా ఫోన్ రా...
జారే రా చేయి జారేరా ॥2॥
మొన్నటిదాకా నాతో ఉండే ఫోన్ రా...
ఎస్టర్‌డే మార్నింగ్ నాతో
నా ఫోన్ లేదురా...ఫోన్ రా... ॥1॥
మార్నింగ్ ఏ లేస్తానురా...
ఫోన్ నే చూస్తానురా ॥2॥
మొన్నటిదాకా నాతో ఉండే ఫోన్ రా...
ఎస్టర్‌డే మార్నింగ్ నాతో నా ఫోన్ లేదు రా...
లేదురా నా ఫోన్ లేదురా..
నా ఫోన్ ఏ లేనే లేదురా...
గాన్ రా నా ఫోన్ గాన్ రా...
మై సిస్టర్ టూక్ మై ఫోన్ రా...
ఫోన్ రా ॥1॥



SRUTHI PANGA
B.A. II, TSWRDC(W)
Nizamabad



# నాన్న

నేను పుట్టినప్పుడు నన్ను ఎత్తుకున్నావు
నా నవ్వుని చూసి నువ్వు మురిసిపోయావు
నా నడకని చూసి మైమరిచిపోయావు
నేను పరిగెత్తడాన్ని చూసి భయపడ్డావు
నేను మాట్లాడడం చూసి ఆనందపడ్డావు
నా కన్నీళ్ళు చూసి నీవు కన్నీళ్ళు కార్చావు
నేను చదవడం చూసి చాలా గర్వపడ్డావు
నా తప్పులన్ని సరిదిద్దావు
నేను క్రింద పడ్డ ప్రతీసారి నా చేయి పట్టి లేపావు
నా సంతోషమే నీ సంతోషంగా భావించావు
సమాజంలో ఎలా నడుచుకోవాలో నేర్పించావు
నేను ఓడిన ప్రతీసారి నీవు నా వెన్నంటే ఉండి నడిపించావు
జీవితం అంటే ఏంటో నువ్వు తెలిసేలా చెప్పావు
నా కడుపు నింపడానికి నీ కడుపు మాడ్చుకున్నావు
నా కళ్ళల్లో ఆనందం చూడడానికి నువ్వు ఎన్నో కష్టాలు పడ్డావు
నా జీవితానికి మార్గదర్శిని అయ్యావు
నువ్వు లేనిదే నేను లేను
నువ్వు నాకోసం ఎన్నో చేశావు
అందుకు నీ కోసం నేను నా విజయాన్ని
బహుమతిగా ఇస్తాను నాన్న
ఏదో ఒకరోజు నీ కూతురిగా ఈ ప్రపంచానికి పరిచయమవుతా
నువ్వు కార్చిన చెమట చుక్కలకు
సమాధానం అవుతాను
నా జీవితాన్ని చక్కదిద్దిన నీకు
ఏం ఇచ్చినా నీ ఋణం తీర్చుకోలేను నాన్న
నీ సంతోషమే నాకు ముఖ్యం
నీ సంతోషం కోసం ఎంతైనా కష్టపడుతాను
నువ్వు నా కోసం చేసింది అంతో ఇంతో కాదు
నా జీవితం మొత్తం ధారపోసినా నేను నీ ఋణాన్ని తీర్చలేను
నీ కష్టం వెలకట్టనిది
నీ జీవితాన్ని నా కోసం త్యాగం చేశావు
నీ కలలన్నీ నేను నిజం చేస్తాను
మాట ఇస్తున్న నాన్న...
నువ్వు నా కోసం చిందించిన చెమటకి,
మొత్తం నేను గొప్ప స్థాయిలో ఉండి
నిన్ను తల ఎత్తుకునేలా చేస్తాను
అంతే కానీ నువ్వు తలదించుకునే
పని ఎన్నటికీ చేయను నాన్న

K. PALLAVI
MZC III, TSWRDC(W)
Nizamabad

# నేస్తం

నువ్వు నాకు పరిచయం అయ్యాక నా యొక్క
ప్రతి జ్ఞాపకంలో నువ్వు ఉన్నావు
నా చిరునవ్వులో ఉన్నావో లేదో తెలిదు కానీ
నా బాధలో మాత్రం నువ్వు ఉన్నావు
నేస్తమని ఎలా పరిచయం అయ్యావో తేలీదు
కానీ, నా హస్తాన్ని మాత్రం వదలకుండా
నాతో ప్రతి పయనానికి అడుగులు వేసావు...



S. POOJA
MPC II, TSWRDC(W)
Nizamabad

## అమ్మ

అమ్మ నువ్వులేని జన్మ బూడిద వంటిది
నన్ను తొమ్మిది నెలలు మోసినందుకు కృతజ్ఞతలు
నాకు ఈ కొత్త లోకాన్ని పరిచయం చేసినందుకు
నన్ను లాలించి, పాలించి బుజ్జగించి
అమ్మ నీ కాళ్ళమీద నన్ను నడిపించి
నాకు నడక నేర్పించావు
నువ్వులేని జన్మ వ్యర్థం
నీ తోడు లేని నడక నాకేందుకమ్మ
అమ్మలేని లోకం నాకేందుకు
అమ్మ నువ్వులేని లోకం
చీకటి మాల అవుతుంది
నీకు ఏ కష్టం వచ్చిన నీ
మనసులోనే దాచుకుంటావు
నువ్వు మా కోసం అల్లాడిపోతావమ్మ
అనుక్షణం నువ్వు నాతో ఉండాలమ్మ
రేయనక, పగలనక
మాకోసం కష్టపడతావు
మా జీవితమే నీ జీవితం అనుకుంటావు
నేను ఎప్పుడయితే ఈ ప్రపంచంకి వచ్చానో
నువ్వు నీ ఇష్టాల్ని, నీ ప్రపంచాన్ని వదిలేసుకున్నావు
ఈ కవిత నా కన్నీరు.



S. RAJITHA
B.Com.(General) III, TSWRDC(W)
Nizamabad

చుట్టూ ఐదు వందల మంది ఉన్నారు
ప్రేమించే అమ్మనాన్నలున్నారు
అభిమానించే స్నేహితులున్నారు
కాని నేను ఒంటరిని !

మిరిమిట్లు గొలిపె దీపాలు ఎన్నున్నా
నా మనసు మాత్రం చీకటి

అంతులేని వాంఛలతో చంపుతుంది
అలలా తీరం చేరలేనూ అక్కడే ఆగలేనూ

కెరటంలా ఎగురుతున్నా అలనై పారుతున్నా
ఏ అలజడి అవుతుందో శిఖరాన్ని అంటుతుందో

తీరం చేరాలన్ని ఉన్న
అడుగు కదలడం లేదు
ఎందుకో మరీ?

గాలి వీచె వైపు వెలుతున్నా
ఆ గాలే దారి చూపిస్తుందని అనుకున్నా
కాని, సుడిగాలై చుట్టుముట్టేసింది! ఎందుకో అలా?

అనుకున్న  ప్రపంచం వేరు
అనుభవిస్తున్న ప్రపంచం వేరు
పయణం సాగుతుందో... అంతమౌతుందో?

అడ్డు ఉంది అని తెలుసు
కాని అల ఆగడం లేదు

నీకు కన్నీళ్ళ విలువ ఏంటో తెలుసా?
పురిటి నొప్పితో ఉన్న అమ్మ కల్లల్లో నుండి వచ్చే కన్నీరు వేరు
ఒకరు మనతో విడిపోయే సమయంలో వచ్చే కన్నీరు వేరు
మన కోసం మనం కార్చే కన్నీరు వేరు
వాటి విలువను వెలకట్టలేము..
నీకోసం నువ్వు కార్చే కన్నీరు నీ కోసమే...
అవి నీకే సొంతం వాటిని ఎవరి కోసమో వృధా చేయకు మిత్రమా...!

A. KEERTHANA
MSCS II, TSWRDC(W)
Nizamabad

# కోపం కో-కో కోపం వదిలేయ్

కోపం కో-కో కోపం వదిలేయ్
ప్రేమ పే-పే ప్రేమ చూపియ్
నీకు నాకు గోడవ అయ్యేది కోపం తోనే
ఆ... కోపమే లేకపోతే
ప్రేమ మొత్తం
కోపం అనే పదం మనం
దూరం పెడితే ప్రేమగ
అందరూ చూస్తువుంటారు ॥కోపం॥
ఆ... ప్రేమె లేకపోతే
మనిషి వ్యర్థం
ఒక మనిషే ప్రేమతో ఉంటే
గొప్ప మనిషి
ప్రేమ అనే పదం
చాలా గొప్పదండోయ్
ప్రేమ ముందు కోపం చాలా చిన్నదండోయ్ ॥కోపం॥
కోపం వల్ల బంధం తెగిపోతుంది
ప్రేమ వల్ల బంధం ముడిపడుతుంది
కోపం వదిలేసి ప్రేమతో ఉండండి
కోపన్ని వదిలేసి ప్రేమను చూపండి ॥కోపం॥



K. VARSHA VARDHINI
B.Com III, TSWRDC(W)
Nizamabad

# ఇది స్వేరో కాలేజి

ఇది స్వేరో కాలేజి
కాలేజి గురువులు
అందమైన చిలుకలు
మా కోసం ఎంతో ఎంతో కష్టపడుతూ ఉన్నారు

చుట్టూరా గుట్టలు
చుట్టూరా పొలాలు
ఒకపక్క వాహనాల దారి పోయెదున్నది
మధ్యలో కాలేజి, స్వచ్ఛమైన గాలి
స్వేచ్ఛమైన పిల్లలు
ఆటలపోటీల్లో దూసుకెళ్తువున్నారు ॥ఇది స్వేరో కాలేజి॥

చల్లనైన చదువులు
చక్కనైన బోధన
బంగారు బాటల్లో
దూసుకెళ్తువున్నారు
తెలివైన పిల్లలు
తెలివైన జ్ఞానులు
తెలివైన జ్ఞానంతో ఇతర దేశాలు వెళ్తుంరు ॥ఇది స్వేరో కాలేజి॥

రమ్యమైన కాలేజి
ఎక్కడలేని అల్లర్లు
ఎనలేని ప్రేమతో ముందుకెళ్తువున్నారు
చిరునవ్వుల పువ్వులు
అందమైన తారలు
అన్నింట్లో ముందుండి, ముందుకు సాగుతున్నరు.

K. VARSHA VARDHINI
B. Com III, TSWRDC(W)
Nizamabad



# అమ్మ నా దేవతనువ్వమ్మ

అమ్మ నా దేవతనువ్వమ్మ
అమ్మ నువ్వు నా స్నేహితురాలమ్మ
అమ్మ నువ్వు నా పూజ్యురాలమ్మ
అమ్మ నా గురువు నీవమ్మ

ఆనందాన్ని చూపించి
మమ్మల్ని మురిపించి
మంచిని నేర్పించి
లోకన్ని తెలిపించి
మము నువ్వే ఎదిగించావమ్మ ॥అమ్మ॥
కష్టాన్ని మరిపించి
సుఖాన్ని చూపించి
ధైర్యాన్ని నేర్పించి
నా కష్టమే తీసుకున్నావమ్మ
నీ సుఖమే నాకే ఇచ్చావమ్మ ॥అమ్మ॥
నేన్ నీక్ తోడైవుంటాను
నిన్ను నేనే చూసుకుంటాను
నేను నీకు తోడై ఉంటాను
**నీ ఋణమే తీర్చుకుంటాను** ॥అమ్మ॥



K. VARSHA VARDHINI
B. Com III, TSWRDC(W)
Nizamabad

Good friends are like stars
you don't always see them
but you know
they are there.

A lover is hard to find
but lucky to have
the time spent with you is precious
and I cherish every minute that we are together.
It is the most beautiful thing, I treasure it inside.

**Define Love :**
Love is when nothing is okay and everything is hurting you alot but still you want the same person over and over again.

You can't be strong all time, sometimes you just need to be alone and let your tears out.

**Mind:**
Are you okay dear?

**Heart:**
No I'm not. It's too heavy and painful. I'll not cry, 'll turn silent... completely silent. One day, you will search for me to say sorry, but believe that it will be too late.

*Self respect is always your first priority than any relation.*



K. GANGOTHRI
B. Com III, TSWRDC(W)
Nizamabad

# మాట్లాడే కనులు

అమ్మ నేను నీ కడుపులోకి
వచ్చిన అనగానే నీ కలువ
రేకుల వంటి నీ కనులలోంచి
ఆనందభాష్పాలు వచ్చాయంట
నేను నీ కడుపులో నుండి బయట పడుతుంటే
నీ కళ్ళలో నుంచి ఒక సముద్రమే ఉప్పొంగింది
నేను మొదటిసారి బహుమతి పొందినప్పుడు
నా విజయం నీ కళ్ళలో
వెలిగే సూర్యుడి కాంతిలా అనిపించింది
నీ మాట ఓంకారం పాడినట్టు
ఓపికగా ఉంటుంది. అందరు అంటారు కదా
ఇల్లాలికి భూదేవికి ఉన్నంత ఓపిక ఉంటుందని
అది నిజం కాదు... నిజమేమిటంటే భూదేవే
ఇల్లాలి రూపంలో పుడుతుంది.

S. POOJA
MPC II, TSWRDC(W)
Nizamabad

## ప్రేమ

పౌర్ణమి కెరటాల అంచున వెన్నెల తళుకులు అద్దుతుంది.
ఉషా కిరణాల తాకిడికి, ముడుచుకున్న తామర రేకులను,
ఒక్కొక్కటిగా తెరుస్తుంది.
గుడ్డు పగిలి గూటిలో అడుగుపెట్టిన పిల్లపక్షికి,
తల్లి రెక్కల కింద వెచ్చదనాన్ని పూస్తుంది.
జోగాడే పసిపాప కనులలో, నిలబడాలనే కాంక్షను తలిగిస్తుంది.

అదే ప్రేమ...
తోలి పలకరింపులోనే ఇరు హృదయాలకు, ఇష్టమనే ముడి వేస్తుంది.
దేహరాజ్యాక్రమణ వాంఛలతో, చుంబనక్రీడల యుద్ధాన్ని జరిపిస్తుంది.
అంగాంగ స్పర్శల అనిర్వచనీయానుభూతికి, ఉష్టాన్ని జోడిస్తుంది.
క్రీడానంతర నిశ్శబ్దంలో, ముక్తిపద నూతనోదయానికి మార్గం వేస్తుంది.

ఏది ప్రేమఉ
అది కాదు ఇది కాదు ఏది కాదు ప్రేమంటేఉ
అనంతమూ అదేనని ఎరిగినోడే మనిషంటే !



RAMA SESHU R.V.J
Annamacharya Institute of Technology and Sciences, Kadapa.

న్యూ ఇయర్ అంటే
గోడకున్న క్యాలెండర్ మారటం కాదు
మార్పు అనేది నీలో ఉండాలి
నువ్వు వేసి నీ అడుగులో నుంచి రావాలి
గడిచిపోయిన గతంలో సాధించలేనిది
ఏదైనా ఉందంటే
ఉదయించే రేపటిలో ఉండాలి
నీ విజయ సాధనకై నీ అడుగు ముందుకు సాగాలి
నీలో ఎటువంటి చలన కృషి లేని రోజులే
గడిచిపోయిన గతం
ఏదో సాధించాలనే తపనతో
నీ విజయం కోసం కష్టించి కృషితో నువ్వు వేసే మొదటి
అడుగే నీకు న్యూ ఇయర్

MACHUKURI VAISHNAVI
B.A. HEP III, TSWRDC
Ibrahimpatnam.

ఆ క్షణం చీకటిని హత్తుకుంటే గానీ తెలియలేదు
నా కంటి పురిటి నొప్పుల వేదన.
జన్మించే ప్రతీ అశ్రువూ నిర్జీవ తాండవమాడుతుంటే
మనో మథనాన్ని మోస్తున్న కన్ను, నిద్రను ప్రసవించలేకుంది.
చెక్కిలి సీమ, అశ్రు సమాధులను మోస్తున్న
స్మశాన వాటికైంది.

ENCHERLA DHANALAXMI
B.A Psychology (EPP Final Year)
TSWRDC, Ibrahimpatnam.

Once there lived a snake in a hole. It was poisonous snake. All the people living nearby were afraid of that snake. One day a man was walking along that way then some people ran up to him and said" Hello! Dear please don't go that way. A venomous snake lives over there".'so what? I am not afraid of the snake. It's does no harm, the man replied. By saying so, he went along that hole where the snake lived. The snake crawled out of its hole and moved swiftly towards the man with its hood raised. It hissed and was on the verge of bitting him, when the man uttered few holy words. At once, the snake curled itself at the feet of the man . The man said "why do you bite people? Be good and do not harm anyone hereafter ".The snake crawled back into the hole. It never bit anyone from that day. People were no more afraid of the snake. They threw stones at it, sometimes even caught it by its tail, whirled it round and round and threw it away. The snake showed no anger and didn't harm them. A few days later, the man came along again. The snake could come out of the hole with great difficulty. It had not eaten anything from many days. It looked half dead. The man saw the snake and asked, " How are you? ", " I am well sir, "said the snake. " But why do you look so tried and weak? What are these wounds on your body? " The snake said, "oh! Man, you had told me not to harm or bite anyone. I did as I was told. But, the people throw stones at me, and hurt me because they are not afraid of me, " The man felt sorry for the snake and said, 'dear friend, it is true, I told you not to bit anyone, but I did not tell you not to hiss and frighten them off. You mustn't harm others, but you mustn't let others harm you either".

Moral : Any time big good is not all right ! Having more goodness will harm us! So act according to the situation.

R.K. SUDHA
B.Sc. (MPCs) III
GDC, Armoor

అమ్మ 'ప్రేమ' చినుకులు కురిసేటప్పుడు వీచే చల్లటి గాలిలా ఉంటుంది.
నాన్న 'ప్రేమ' ఉదయించే సూర్యుడి కిరణాలలా ఉంటుంది.
అమ్మ 'ప్రేమ' బిడ్డకు తల్లికి ఉండే పేగు బంధంలా ఉంటుంది.
నాన్న 'ప్రేమ' ఆ బిడ్డకు తల్లి జన్మనిచ్చేటప్పుడు ఇచ్చే చిరునవ్వులా ఉంటుంది.
అమ్మ 'ప్రేమ' ఆకలి అనగానే కంచంలో అన్నం అవుతుంది
నాన్న 'ప్రేమ' ఆ అన్నం పండించే వరి పంట అవుతుంది.
అమ్మ 'ప్రేమ' పిల్లలకు ప్రేమను నేర్పుతుంది
నాన్న 'ప్రేమ' పిల్లలకు బాధ్యతను నేర్పుతుంది
అమ్మ 'ప్రేమ' ఇతరులతో ప్రేమగా మసులుకోవాలి అంటుంది
నాన్న 'ప్రేమ' ఇరుగుపొరుగు మెచ్చుకునేలా బ్రతకాలి అంటుంది
అమ్మ 'ప్రేమ' మెరిసే మేఘంలా ఉంటుంది.
నాన్న 'ప్రేమ' ఆ నీలి ఆకాశంలా ఉంటుంది
'మేఘం' నిలవాలంటే ఆకాశం అవసరం
ఆకాశం అందంగా ఉండాలంటే మేఘం అవసరం
అమ్మ 'ప్రేమ' అమృతం, నాన్న 'ప్రేమ' అమితం
ఈ ఇరువురి ప్రేమ 'అద్భుతం'



BIRRU ANUSREE
MZC III TSWRDC
Warangal East

మన అందరి మొదటి పదం?
అమ్మ అన్న పదం వినగానే
ప్రతి ఒక్కరికి ఏదో తెలియని ఒక పులకింత
తన గర్భంలో మోస్తున్నప్పుడు మనకు రక్షణనిస్తూ
ఎంతగానో భరించలేని పురిటినొప్పులను సైతం
లెక్క చేయకుండా మనల్ని తీసుకు వస్తుంది
ఈ అందమైన విశ్వంలోకి
తన బిడ్డకు దెబ్బ తగిలితే
ఆ కన్న తల్లి హృదయానికి తగిలినట్లుగా ఆవేదన పడుతుంది.
ఆ పసిపిల్ల చిన్న చిన్న అడుగులు వేస్తే
ఆ మాత సంతోషం ఆకాశాన్ని అంటుతుంది.
తన కుమర్తె అన్ని రంగాల్లో
ముందుకు వెళ్తే తన కన్నుల్లో ఏదో తెలియని వెలుగు
తన కూతురికి పెళ్ళి చేస్తూ ఏదో
తెలియని కన్నీటి ప్రవాహం,
తన కూతురికి చెప్తుంది అన్నీ మంచి మాటలు,
నిలుపుకోమంటుంది తన జీవితాన్ని.

E. LAVANYA
B.A. II TSWRDC
Nizamabad.

You take diversions and see sign posts to go there.
Speed up and down across semi-urban people
with their semi thoughts.
You wake up a morning and find it's still yesterday
or tomorrow and go back to sleep again.
Despite a blazing sun you feel frozen sometimes
squatting for a boon from the heavens.
But let me tell you, if you still can't find it then
you don't stand a chance in this world.

VINOD AJMEERA
IIIT (BHU)
Varanasi

# అంతర్మథనం

మనిషితత్వం రేపిన మంటలివి
మానవత్వం చెరిపిన వ్యధలివి
చిల్లీగవ్వ లేని బతుకులు
చీకట్లపాలు
కాలంచేత మసి పూయించుకోబడిన
నిశీధి బతుకులివి
విమర్శలపాలు
కాలం పూసిన ఈ మసి మరకలు
ముమ్మాటికీ పేదరికపు విషపు కోరలు
చేరిపినా చెరిగేనా ఈ కన్నీటి గాథలు

SADA PANGA
Alumna, TSWRDC(W)
Nizamabad.

1. ఇప్పటి దూరం రేపటి కలయిక కోసం
ఇప్పటి కన్నీరు రేపటి ఆనంద భాష్పం
ఇప్పటి నిరాశ రేపటి ఆశ కోసం
ఇప్పటి నిశ్శబ్దం రేపటి విజయం కోసం
ఇప్పటి తప్పులే రేపటి మార్పులు
మొత్తానికి నేటి పోరాటం
రేపటి గమ్యం వరకు...

2. చీకటిని చీకటిలా చూడకు
నీ బ్రతుకుని చీకటి చేసుకోకు
నీ గెలుపుకి మార్గం చేసుకో
అసలు చీకటే లేకుంటే
ఆకాశంలోని చుక్కలు మెరిసేవి కావేమో
చందమామ అందంగా కనిపించేది కాదేమో
చీకటి లేనిదే వెలుగు లేదు
వెలుగు పుట్టిందే చీకటి నుండి

3. నవ్వు నవ్విస్తూ ఉండు
నలుగురికి ఆయుష్షు పెంచుతూ ఉండు
అంతేకాని...
నువ్వు నవ్వుల పాలు కాకు
నీ జీవితం వ్యర్థం చేసుకోకు

4. రావాలి రావాలి
ప్రతి ఆడపిల్ల వెలుగులోకి రావాలి
ఉండాలి ఉండాలి
అబ్బాయిలతో సమానంగా ఉండాలి
మార్చేద్దాం మార్చేద్దాం
ఈ పాడు సమాజాన్ని మార్చేద్దాం
తీసుకువద్దాం తీసుకువద్దాం
వాడుకుందాం వాడుకుందాం
మన రక్షణ చట్టాల్ని వాడుకుందాం
కాపాడుకుందాం కాపాడుకుందాం
మనల్ని మనం రాక్షసుల నుండి
చూపిద్దాం చూపిద్దాం
ఈ సారికి ఉన్న శక్తి ఏంటో

5. ఏంటే నాకి లొల్లి
ఎక్కడున్నావే చెల్లి
ఎప్పుడొస్తావే మళ్ళీ
నిన్ను చూడాలనిపిస్తుంది మళ్ళీ మళ్ళీ

6. ఆకాశంలో చుక్కలు
విస్తారాకులో ముక్కలు
మా తమ్ముడికి
ఉన్నాయి అన్ని బొక్కలు
నాకు రావు లెక్కలు
పక్షికున్నాయి రెక్కలు
నా జీవితంలో ఉన్నాయి చాలా చిక్కులు

7. I have a brush
that is fresh
my favorite curry fish
I'm not selfish
don't talk in a rush
because
you are my crush

8. I am not waiting for afternoon
I am waiting for a moon
because
when I see the moon
my heart heats up like a tune

9. Lavanya is height
her colour is white
she looks always bright
she can lift more weight

10. I saw a cat
which is fat
it runs like a rat
and sat on the mat
It has hat

O. NAVYA SRI
MSCs - III
TSWRDC, Nizamabad

# మా గుండెల్లో నిలిచిపోయావు!!

రామేశ్వరంలో ఉదయించి
విశ్వమంతా వెలుగు పరిచావు
పేపర్ పట్టుకుని పరుగులు తీసి
విశ్వానికి మార్గం వేశావు
అంటరానితనం ఆపాలని చూసిన
అంతరిక్షంలో తారవయ్యావు
అవమానం అడ్డగించాలని చూసినా
అందరివాడిగా మాట్లాడావు
అమ్మచెప్పిన నీతి కథలలో
నీతి నీవై నిలిచావు
ఆశయం ఆకాశాన్ని తాకాలని
అహర్నిశలు శ్రమించావు
పసిపిల్లల మనసుల
చల్లని ప్రేమ పందావు
కల్మషం లేని కమల పువ్వుల
నవ్వులు వేదజల్లవు
అభివృద్ధి ఆవిష్కరణలకు
చెదరని సంతకం అయ్యావు
శాస్త్రీయ కేతన ఎగరేసి
చిరస్థాయిగా మా గుండెల్లో నిలిచిపోయావు

(డా॥ అబ్దుల్ కలాం గారి 91వ జయంతి సందర్భంగా)

G. SANJANI
MZC - III, TSWRDC(W)
Karimangar.

# An Ancient Woman

I am an ancient woman
who is abjured by the society
in a golden cage
with all superstitions.

A versatile
repudiate to Literacy
who lead whole circumstances
and is named only for kitchen.

I am an ancient woman
widowed by abhorrent treat
as a horrendous hoot
dismantling in ablaze.

Even sun rises after I rise
to care a child
who is subjected to child marriage
that disproportionately impacts.

I am an ancient woman
whose abyss end
waiting for a tremendous change.

ANUSHA
B. Sc (Comp. Sci.)
TSWRDC, Mancherial.

## నా స్నేహితులు

ఎక్కడి నుండో వచ్చాము ఇక్కడ కలిశాము
ఎంతగానో అల్లరి చేస్తు బి.ఎ మొత్తం హంగామా చేస్తూ
పరిమల ఎంతగానో ఓపికగా ఉంటూ
రేణుక, సుప్రియ యొక్క అర్థం కాని మాట తీరు
తేజశ్విని, శ్రీజల అందరిని మురిపిస్తూ
శృతి, శ్రావణిల చిలిపి మాటలు
పండు, లావణ్య, వర్షినిల స్నేహబంధం
ప్రతీ యొక్క పంచ్‌లు
అంజలి, కార్తీక యొక్క డాన్స్‌లు
లత, అర్చన యొక్క తయారీ విధానం
దీపిక, సువర్ణల యొక్క చిలిపి నవ్వులు
త్రిష యొక్క గలగల పారే నది లాంటి మాటలు
స్నేహిత యొక్క మెంచి మాటలు
శమంత యొక్క కోకిల లాంటి స్వరం
నిఖిత, పూజల యొక్క మౌన భాషలు
రసజ్ఞ యొక్క జోక్స్‌లు
ప్రవళిక యొక్క ఆదరణ
–మాదేవి యొక్క కుప్పిగంతులు
ఇలా బి.ఎ. మొత్తం
కలిసి మెలిసి –ంటాము.

E. LAVANYA
B.A. II TSWRDC
Nizamabad.

# Let me love

Let me see you with
my heart of parity
Let me to walk with
you as your soul
Let me speak about you
until you get laugh by heart
Let me to be with you
forever of my last breath
Lots of love towards you
let me your best friend dear forever

Dedicated to Nabeela Firdouse
Best friend forever

# Paper

Present lovable words on paper
that show your feelings
have the grades on paper
it give your self independence
have a rhyming words on paper
it gives completeness of poem
Express your life and it's style
then paper will be a diary
Take an autograph of great personality
it's a valuable gift
the paper value change
based on magic of words

G. SANJANI
MZC III TSWRDC
Karimnagar.



**P. KARTHIKA**
B.A II, TSWRDC(W)
Nizamabad




**CH. MADHAVI**
MPC III, TSWRDC(W)
Nizamabad



**B. SAROJANA**
B.Com. CS III, TSWRDC(W)
Nizamabad




**CH. MADHAVI**
MPC III, TSWRDC(W)
Nizamabad




**Dr. SHIREESHA SOMINENI**
Lecturer in Botany
TSWRDC(W), Nizamabad




**M. NAVYA REDDY**
Lecturer in Zoology
TSWRDC(W), Nizamabad




**R. ARCHANA**
Librarian
TSWRDC(W), Nizamabad



**NANDIGA UMADEVI**
B.A. II, TSWRDC(W)
Nizamabad




**G. ARUNA**
MSCs II, TSWRDC(W)
Nizamabad




**K. RAMYA**
MSCs III, TSWRDC(W)
Nizamabad



**K. RAMYA**
MSCs III, TSWRDC(W)
Nizamabad




**P. PAVANI**
BZC I, TSWRDC(W)
Nizamabad



**P. KARTHIKA**
B.A II, TSWRDC(W)
Nizamabad

*"Art washes away from the soul the dust of everyday life."*

*- Pablo Picasso*

